# ప్రజాశక్తి

శుక్రవారం 27 జూన్ 2025 8 పేజీలు







గుంటూరు పల్నాడు





డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయిస్తున్న సిఎం చంద్రబాబు

## డ్రగ్స్ వ్యతిరేక ప్రచారానికి మద్యం ఆదాయం

### ప్రజలంతా సహకరించాలి - ర్యాలీ, సదస్సులో సిఎం చంద్రబాబు పిలుపు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ గుంటూరులోని అమరావతి రోడ్డులో గురువారం సాయంత్రం పోలీసు శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. ఫీవర్ ఆస్పత్రి జంక్షన్ నుంచి మిర్చి దాభా వరకు నిర్వహించిన ర్యాలీలో సిఎం చంద్రబాబు పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి బ్యానర్ పట్టుకుని సిఎం నడిచారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చాలంటూ ప్రతిజ్ఞ చేశారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కింద చేపట్టిన కార్యక్రమాన్ని విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు. యువతను గంజాయి, డ్రగ్స్‌కు బానిస చేసి... సమాజాన్ని పీడిస్తున్న మాఫియాను తరిమేద్దామన్నారు. మద్యం ద్వారా వచ్చిన ఆదాయంలో రెండు శాతం నిధులను డ్రగ్స్, గంజాయి వ్యతిరేక ప్రచారానికి వినియోగిస్తున్నట్టు తెలిపారు. గంజాయి, డ్రగ్స్ బారిన పడి యువత నిర్వీర్యమవుతుందని, గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడితే అనారోగ్య సమస్యలతో పాటు మనిషి మృగంగా మారతాడని అన్నారు. సమాజానికి, తల్లితండ్రులకు పెద్ద సమస్యగా మారతారుని, పిల్లలు, తల్లులు, చెల్లెళ్ల పైనా దాడులు చేస్తున్నారని, మూడేళ్ల పసికందులపైనా మానవ మృగాల్లా మారి అత్యాచారాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డబిడ్డల జోలికి వస్తే వారికి అదే చివరి రోజు అవుతుందన్నారు. 2047కి తెలుగు జాతి

▶ 2లో

## నేడు జిందాల్ ప్లాంట్‌కు సిఎం చంద్రబాబు

-2లో

## ముని్సపల్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం

- ఇదేతీరు కొనసాగితే ఉద్యమాలు ఉధృతం
- 1, 4 తేదీల్లో నిరసనలు, 9న సమ్మెను జయప్రదం చేయండి
- ఏపీ మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్



మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేషన్, మునిసిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుంటే ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఏపీ మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు అన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో మంగళగిరి తాడేపల్లి, రాజధాని ప్రాంత పారిశుధ్య కార్మికులు, ఇంజినీరింగ్ కార్మికుల విస్తృత సమావేశం యు.దుర్గారావు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటినా కార్మికుల సమస్యలను పరిష్కరించలేదని, మునిసిపల్ శాఖ మంత్రిని, అధికారులను పలుమార్లు

▶ 2లో

## బాలిక పట్ల అసభ్య ప్రవర్తన కేసులో మూడేళ్ల జైలు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

మానసిక ఎదుగుదల లేని మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన పెదవడ్లపూడి గ్రామంలోని చైతన్య నగర్‌కు చెందిన రామశేషుకు మూడేళ్ల జైలు శిక్ష, రూ.10 వేలు జరిమాన విధిస్తూ గుంటూరు పోక్సోకోర్టు న్యాయమూర్తి

▶ 2లో

## బాలిక మృతదేహంతో ఆందోళన

ప్రజాశక్తి - యడ్లపాడు

వైద్య వికటించి బాలిక మృతి చెందిందని మెడికల్ షాపు ఎదుట మండలంలోని జగ్గాపురానికి చెందిన మృతురాలి కుటుంబీకులు బంధువులు గురువారం ఆందోళన చేపట్టారు. ఈనెల 17న జగ్గాపురం గ్రామానికి చెందిన బొంతు కోటేశ్వరరావు కుమార్తె శాలిని(9)కి ఆరోగ్య సమస్యలు

▶ 2లో

## వైసిపి దారిలోనే కూటమి పాలన

### 'దారి తప్పుతున్న కూటమి ఏడాది పాలన' పుస్తకావిష్కరణలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న గుంటూరు విజయ్‌కుమార్ తదితరులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి

గత వైసిపి ప్రభుత్వ చెప్పుల్లోనే కూటమి ప్రభుత్వం కాళ్లు పెట్టి ఏడాది పాలన సాగించిందని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ విమర్శించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రచురించిన 'దారి తప్పుతున్న టిడిపి కూటమి ఏడాది పాలన' పుస్తకాన్ని స్థానిక పుతుంబాక భవన్‌లో ఆయన గురువారం ఆవిష్కరించి మాట్లాడారు. హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా

▶ 2లో

# దొడ్లేరులో బ్యాంకు ఎదుట బాధిత రైతుల ధర్నా

ప్రజాశక్తి-క్రోసూరు




మండలంలోని దొడ్లేరు సిజిజిబి బ్యాంకులోని గోల్డ్ లోన్ రైతుల సమస్యను సత్వరమే పరిష్కరించాలని బాధితులు రైతు, కౌలురైతు సంఘాల ఆధ్వర్యంలో బ్యాంకు ఎదుట గురువారం ఆందోళన చేశారు. కౌలు రైతుసంఘం నాయకులు తిమ్మిశెట్టి హనుమంతరావు మాట్లాడుతూ ఈ సమస్యపై రెండేళ్ల నుండి ఆందోళన చేస్తున్నా పూర్తిగా పరిష్కరించలేదని విమర్శించారు. ఎక్కువమంది రైతుల సమస్యను పరిష్కరించామని బ్యాంకు అధికారులు చెబుతున్నా ఇంకా సుమారు 130 మంది ఖాతాదారుల సమస్యను పరిష్కరించాల్సి ఉందని, వారు వివిధ స్థాయి అధికారులను కలిసినప్పటికీ, ఎక్కడ అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో తమ బంగారం ఏమవుతుందో అనే ఆందోళనలో ఉన్నారని చెప్పారు. సమస్యను పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నాలో నాయకులు కె.లక్ష్మయ్య, బాధిత రైతులు షేక్ రవూఫ్, పెద్దిరెడ్డి ఈశ్వర్‌రెడ్డి, షేక్ శిలార్స హుస్సేన్ బి, అజిమోన్, అక్బర్, ఎమ్‌డి అలీ, ఎస్.వెంకాయమ్మ, షేక్ అబ్బూరి జానీబాషా, ఫరీద్, ఐ.రాంబాబు, సయ్యద్ ఫాతిమాను, పి.వరలక్ష్మి, ఇతర బాధిత రైతులు పాల్గొన్నారు.

## సాదియా అల్మాస్‌కు మరో బంగారు పతకం

ప్రజాశక్తి - మంగళగిరి




కర్ణాటక రాష్ట్రంలోని ధావన్ గిరిలో ఈనెల 22-30 తేదీల్లో జరుగుతున్న జూనియర్ నేషనల్ ఎక్యూప్డ్ ఉమెన్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మంగళగిరి చెందిన షేక్ సాదియా అల్మాస్ పతకం సాధించారు. ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న సాదియా అల్మాస్ 57 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారని గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మాకుల విజయభాస్కరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సందాని గురువారం తెలిపారు. ఈ పోటీల్లో సాదియా అల్మాస్ స్క్వాడ్ విభాగంలో 200.5 కేజీలతో, డెడ్ లిఫ్ట్ విభాగంలో 185.5 కేజీలతో తమ పేరున రెండు జూనియర్ నేషనల్ రికార్డులు నెలకొల్పినట్లు తెలిపారు. 40 ఏళ్ల గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ చరిత్రలో జూనియర్ నేషనల్ 57 కేజీల మహిళా విభాగంలో రెండు జాతీయ రికార్డ్స్ సాధించిన మొట్టమొదటి పవర్ లిఫ్టర్‌గా సాదియా అల్మాస్ గుర్తింపు తెచ్చుకున్నట్లు చెప్పారు. జూనియర్ నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో రెండు జాతీయ రికార్డులు సాధించి నాలుగు బంగారు పతకాలు కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఆమెను కోచ్ షేక్ సందాని, పవర్ లిఫ్టింగ్ ఇండియా అధ్యక్షులు సతీష్, ప్రధాన కార్యదర్శి జోసెఫ్, గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ చైర్మన్ ఆర్.ఎస్.వంశీకృష్ణ, సౌత్ ఇండియా ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.కోటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్.సూర్యనారాయణ, అధ్యక్షులు జి.వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు ఎం.ప్రభాకర్ అభినందించారు.



## నేడు జిందాల్ ప్లాంట్‌కు సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని కొండవీడు పంచాయతీలోని జిందాల్ ప్లాంట్‌ను సిఎం చంద్రబాబు శుక్రవారం సందర్శించనున్నారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లను, హెలిప్యాడ్ స్థలాన్ని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. డ్రోన్ పర్యవేక్షణతో బందోబస్తు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పరిశీలనలో ఎఆర్ అదనపు ఎస్పీ వి.సత్తిరాజు, నరసరావుపేట డీఎస్పీ కె.నాగేశ్వరరావు, ఎస్పీ సిఐ బి.సురేష్ బాబు, చిలకలూరిపేట రూరల్ సిఐ సుబ్బనాయుడు పాల్గొన్నారు.

## సమావేశాన్ని బహిష్కరించిన వైసిపి ఎంపిటిసిలు

### ఎంపిపి పదవి కోసం అంతర్గత పోరు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు



నిధులు వివరాలు అడుగుతున్న వైసిపి ఎంపిటిసిలు

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి దాసరి అన్నమ్మ అధ్యక్షతన గురువారం జరిగిన సర్వసభ్య సమావేశం రసాభాసైంది. సమావేశం ప్రారంభం కాగానే వైసిపికి ఎంపిటిసిలు కొంతమంది నిధులు, గ్రాంట్లను ఏ పనులకు వినియోగిస్తున్నారో తమకు తెలియడం లేదని ఎంపిడిఒ శివపార్వతిని ప్రశ్నించారు. తాము కోరిన పనులకు నిధులివ్వడం లేదని నిలదీశారు. ఎంపిడిఒ స్పందిస్తూ సమావేశాల్లో చేసిన తీర్మానాలకు సంబంధించిన పనులకే మండల పరిషత్ గ్రాంట్లు వాడుతున్నామని చెప్పారు. ఎంపిపిగా అన్నమ్మ ఎన్నిక దగ్గర నుంచి ఖాతాల వివరాలు తమకు కావాలని ఎంపిటిసిలు అడగడంతో సమావేశం పూర్తయ్యాక ఇస్తామని ఎంపిడిఒ చెప్పగా వారు సమావేశాన్ని బహిష్కరించారు.

**అసలు విషయం...**

గత స్థానిక ఎన్నికల్లో ఎంపిపిగా దాసరి అన్నమ్మను మాజీ హోం మంత్రి సుచరిత ఎంపిక చేశారు. ప్రమాణ స్వీకారం రోజున గొట్టిపాడుకు చెందిన ఎంపిటిసి బుసి సువర్ణమ్మకు కూడా రెండున్నరేళ్ళ ఎంపిపి పదవి ఇవ్వాలనే ప్రతిపాదన జరిగిందని వారు చెబుతున్నారు. ఈ అంశంపై వైసిపిలో రోజూ చర్చ నడుస్తోంది. అయితే తాను పదవి నుండి వైదొలగబోనని అన్నమ్మ చెప్పడంతో అసంతృప్తులు అవిశ్వాస తీర్మానం పెట్టాలని భావించారు. అయితే నాలుగేళ్ల పూర్తవ్వాలనే నిబంధన వల్ల సమావేశ బహిష్కరణ అస్త్రాన్ని ప్రయోగించారు. దీనిపై సుచరితతోపాటు వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బలసాని కిరణ్ వద్ద పంచాయితీకి వెళ్లినా ఫలితం లేకపోయింది.

## బాలిక పట్ల అసభ్య ప్రవర్తన కేసులో మూడేళ్ల జైలు

(మొదటి పేజీ తరువాయి)

షమ్మీపర్వీన్ సుల్తానాబేగం గురువారం తీర్పు చెప్పారు. 2019 సెప్టెంబర్ 8న ఉదయం 10:30 గంటలకు ముస్లిం మైనర్ బాలిక తన స్నేహితులతో ఆడుకుంటుండగా రామశేషు పిలిచి కౌగిలించుకున్నాడు. ఆమె కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు రాగా రామశేషు అక్కడి నుంచి పరారయ్యాడు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు మంగళగిరి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. కోర్టులో విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో పైమేరకు తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్, అదన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎమ్‌డి.బర్కత్ అలీఖాన్ వాదించారు.

## భోజనం ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ఉప్పరపాలెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సుజాత బదిలీపై వెళుతూ విద్యార్థులకు భోజనం ప్లేట్లను ఉచితంగా అందజేశారు. ఉపాధ్యాయురాలు సుజాతను ఎస్ఎంసి కమిటీ చైర్మన్ మేకల అంకారావు, ఉపాధ్యాయులు సన్మానించారు.

## డ్రగ్స్ వ్యతిరేక ప్రచారానికి మద్యం ఆదాయం

(మొదటి పేజీ తరువాయి)



నంబర్ వన్‌గా ఉండాలన్నదే తన ఆకాంక్షని, అందుకు ఇప్పటి నుంచే గంజాయి వంటి సమస్యల్ని పరిష్కరించుకుని ముందడుగు వేయాలని చెప్పారు. మాదక ద్రవ్యాల బారిన పడిన యువతను బయటకు తెచ్చేలా కార్యాచరణ చేపట్టామని, విశాఖ, రాజమహేంద్రవరం, గుంటూరు, తిరుపతిలలో ఎన్డీపీఎస్ కేసుల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు పెడుతున్నామని చెప్పారు. జిల్లాల్లో నార్కోటిక్స్ కంట్రోల్ సెంటర్లు పెట్టామన్నారు. పాఠశాలల్లో ఈగల్ క్లబ్బులు ఏర్పాటు చేశామని, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో మూడు ప్రాంతాల్లో డీ-అడిక్షన్ సెంటర్లతో పాటు రాష్ట్రంలో 56 డీఅడిక్షన్ సెంటర్లు పెడుతున్నామని తెలిపారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సెలబ్రిటీలు కూడా ప్రజాచైతన్యం కోసం ప్రచారం చేయాలన్నారు. డ్రగ్స్, గంజాయిపై ఫిర్యాదులకు వాట్సాప్, టోల్ ఫ్రీ నంబర్లు ఉన్నాయన్నారు. టోల్ ఫ్రీ నంబరు 1972, వాట్సప్ నంబరు 8977781972ను సిఎం విడుదల చేశారు. ప్రజా పోలీసింగ్ ద్వారానే డ్రగ్స్, గంజాయిని రాష్ట్రం నుంచి తరిమి కొట్టగలమని చెప్పారు. అనంతరం మాదకద్రవ్యాల నివారణకు పని చేసిన వివిధ వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను చంద్రబాబు సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు వి.అనిత, జి.సంధ్యారాణి, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, డిజిపి హరీష్‌కుమార్ గుప్తా, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, నశీర్ అహ్మద్, గళ్లా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఈగల్ ఐజి ఆకె రవికృష్ణ, గుంటూరు ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పాల్గొన్నారు.

## వైసిపి దారిలోనే కూటమి పాలన

(మొదటి పేజీ తరువాయి)

విఫలమైందని, మహిళలకు ఉచిత గ్యాస్ డబ్బులు జమవ్వక బ్యాంకుల చుట్టూ, అధికారుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. కరెంటు బిల్లులు, కారు అని తదితర సాకులతో చాలా మందికి 'తల్లికి వందనం' వర్తించలేదని చెప్పారు. అంగన్వాడీలు, స్కీం వర్కర్లను అనర్హులను చేశారన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఆస్తి పన్ను, విద్యుత్ ఛార్జీల భారాలు మోపిందని, వీటిని తగ్గిస్తామని చెప్పిన కూటమి ఆస్తిపన్నును 15 శాతం పెంచి వసూలు చేసిందని, విద్యుత్ చార్జీలు రూ.25 వేల కోట్ల పెంచిందని విమర్శించారు. గతంలో విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి ఇప్పుడు బిగిస్తున్నారని అన్నారు. మోడల్ స్కూల్ పేరుతో 3,4,5 తరగతులను విడదీసి దూరంగా ఉన్న హైస్కూల్స్‌కు విలీనం చేస్తున్నారని, దీనివల్ల కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గి మూతబడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం చేపట్టే పోరాటాల్లో ప్రజలంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.లక్ష్మీశ్వర్‌రెడ్డి, నాయకులు డి.విమల, పి.మహేష్, జి.మల్లేశ్వరి, జి.బాలకృష్ణ, ఎం.హరిపోతురాజు, జి.రజని, స్పందన, జె.రాజకుమార్,షేక్ మస్తాన్‌వలి పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కలిసినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎన్నికలకు ముందు రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు పాటు కార్మికులు సమ్మె చేసిన సందర్భంగా చేసుకున్న ఒప్పందాలపై జీవోలూ ఇవ్వడం లేదన్నారు. కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, రూ.25 వేలలోపు వేతనం ఉన్న వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు, పారిశుధ్య కార్మికులకు తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేయాలనికోరారు. సమస్యల పరిష్కారం కోసం ఒకటో తేదీన రాష్ట్రవ్యాప్తంగా పారిశుధ్య కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు నల్ల రిబ్బన్లను కట్టుకొని ర్యాలీ నిర్వహించాలని, 4న విజయవాడలో జరిగే కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. లేబర్ కోడ్స్ పేరుతో కార్మిక హక్కులను కాలరాసే కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా 9న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కోరారు. సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, నాయకులు బి.వెంకటేశ్వర్లు, ఎం,రవి, ఎం.బాలాజీ, కె.శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు, కె.వెంకటేశ్వరమ్మ, కె.వెంగమ్మ, పార్వతి, దానియేలు పాల్గొన్నారు.

## బాలిక మృతదేహంతో ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

రావడంతో యడ్లపాడులోని ఓ మెడికల్ షాపులో వైద్యం చేయించుకున్నారు. దీంతో బాలిక అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న బాలిక గురువారం మధ్యాహ్నం మృతి చెందడంతో బాలిక కుటుంబీకులు యడ్లపాడులోని మెడికల్ షాపు వద్ద మృతదేహాన్ని ఉంచి ఆందోళన చేపట్టారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ టి.శివరామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.



బాలిక మృతదేహంతో మెడికల్ షాపు ఎదుట ఆందోళన చేస్తున్న కుటుంబీకులు, బంధువులు

## వర్షంలో సైతం... 205వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు గురువారం నాటికి 205వ రోజుకు చేరుకున్నాయి. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కార్మికులు దీక్షలో కూర్చున్నారు. దీక్షలలో వైసాంబశివరావు, బి సూర్యప్రకాశరావు, సి హెచ్ పిచ్చయ్య, షైక్ఆరిఫ్, బి దీనయ్యా లు కూర్చున్నారు. దీక్షల ను సీఐటీయూ తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కూరపాటిస్టీవెన్ ప్రారంభించారు. ఈ సందర్భంగాదుర్గారావు మాట్లాడుతూ వర్షం సైతం లెక్కచేయకుండా కార్మికులు దీక్షలలో కూర్చోవడం వారి పట్టుదల అభినందనీయం అని కొనియాడారు. కొంతమంది కార్మికుల ఆరోగ్య పరిస్థితి ఎంతో దారుణమైన, దీన స్థితి చూస్తుంటే బాధాకరం వుంది ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు ఇప్పటికయినా సమస్యపై దృష్టి పెట్టి వారికి న్యాయం



చేయాలనీ విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో షైక్ సుభాని, ఎం ఆశీర్వాదం, షైక్ బాషా, యహెూషువ, హగ్గయి, ఎం గురవయ్య, తుపాకుల నాగేశ్వరరావు, మహిళలు పాల్గొన్నారు.



అనంతవరంలో తోపుడుబళ్ళు అందజేత..

## తోపుడు బళ్లు అందజేత

ప్రజాశక్తి - తుళ్లూరు

చిన్న చిన్న వ్యాపారాలు చేసుకోవాలకునే నిరుపేదలకు మండల టిడిపి మాజీ అధ్యక్షులు జొన్నలగడ్డ కిరణ్ కుమార్ తోపుడుబళ్ళు అందించే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఇప్పటికే అనేక గ్రామాల్లో చిరు వ్యాపారాలు చేసుకునేవారికి సాయం అందించిన కిరణ్ కుమార్ గురువారం మండలంలోని అనంతవరంలో నిరుపేద కుటుంబాలకు 3 టిఫిన్ బళ్ళు,12 తోపుడు బళ్ళు,4 ఇస్త్రీ బళ్లను అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు బండ్ల పట్టాభి రామయ్య, జమ్ముల అనిల్ కుమార్,మూల్పురి రాంబాబు, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షులు బండ్ల సూరిబాబు, కొమ్మినేని నరసింహస్వామి, మద్దినేని రాంబాబు,గోరిజాల శ్రీనివాసరావు,మాజీ సర్పంచ్ మేకల రాజేష్ పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ అర్జీలపై విచారణ

ప్రజాశక్తి - తెనాలి

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమస్యలపై వచ్చిన అర్జీలపై మండల తహశీల్దార్ కె.వి. గోపాలకష్ణ గురువారం విచారణ చేపట్టారు. రూరల్ గ్రామం నందివెలుగులో పర్యటించి అర్జీదారుల సమస్యలను తెలుసు కుని, సమస్యలపై విచారించారు. ప్రజా సమస్యల ను పరిష్కరించే దశగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. ఆయన వెంట వీఆర్వో, వీఆర్ఏలు, సిబ్బంది ఉన్నారు.



## నిడమర్రులో నట్టల నివారణ మందులు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మండలంలోని నిడమర్రు గ్రామంలో గొర్రెలు మరియు మేకలలో నట్టల నివారణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గొర్రెలు మేకల పెంపకం దారులతో సమావేశమై చర్చించారు. డైరెక్టర్ డాక్టర్ టి దామోదర్ నాయుడు మాట్లాడుతూ ఎన్ ఎల్ ఎం ద్వారా అందించే రుణాలు గురించి వివరించారు. సన్న జీవాలలో వచ్చే వ్యాధుల గురించి తీసుకోవాల్సిన చర్యల గురించి తెలిపారు. 4,500 గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులను, లివర్ టానిక్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు



సంవర్ధక శాఖ రాష్ట్ర అదరపు సంచాలకులు డాక్టర్ ఎన్ రజిని కుమారి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె వి వి సత్యనారాయణ, తెనాలి డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ వై పద్మావతి, మంగళగిరి బస్సు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ఎల్ నాగేశ్వరరావు, నిడమర్రు టిడిపి నాయకులు కుర్రా బ్రహ్మం, వైద్య సిబ్బంది పాల్గన్నారు.

## పారిశుధ్య కార్మికులకు పనిముట్లు అందజేత

ప్రజాశక్తి - తాడేపల్లి

ఉండవల్లి పారిశుధ్య కార్మికులకు 10 వేల రూపాయల విలువచేసే పనిముట్ల సామాగ్రి నీ అమ్మ ఫౌండేషన్ చైర్మన్ జన్న శ్రీనివాస్ గురువారం అందజేశారు. రానున్న రోజు ల లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయటానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జన్న దుర్గామల్లేశ్వర రావు,జన్న శంకర్,గాదె వీరాంజనేయులు, దండమూడి అప్పారావు, బాలయ్య పాల్గన్నారు.



## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన మంగళగిరి మార్కెట్ యార్డ్ కమిటీ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్‌తో పాటు యార్డ్ డైరెక్టర్లు గురువారం ఉండవల్లి నివాసంలో మంత్రి శాసనసభ్యులు నారా లోకేష్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. మార్కెట్ యార్డ్ కమిటీని నియమించినందుకు మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ కు మెమెంటో బహుకరించారు. రైతుల సంక్షేమానికి వారి అభివఅద్ధి కోసం కఅషి చేయాలని మంత్రి నారా లోకేష్ సూచించినట్లుగా జవ్వాది కిరణ్ చంద్ తెలిపారు.మంత్రి నారా లోకేష్ ఏ నమ్మకంతో పదవిని కేటాయించారో అందుకు తగినట్లుగా పని చేస్తామని, రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి - మాచర్ల

రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన పట్టణ శివారు గుంటూరు రోడ్డు చెన్నకేశవ కాలనీ సమీపంలోని రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్ద జరిగింది. చెన్నకేశవకాలనీలో నివాసముండే కామినేని వినోద్‌బాబు(40) గోగుల వెంకటేశ్వర్లుతో కలసి బైక్ పై పట్టణం నుండి కాలనీకి వస్తుండగా రిలయన్స్‌బంక్ వద్ద లారీ ఢీ కొట్టింది. దాంతో వినోద్‌బాబుకు తీవ్రగాయాలు అయ్యాయి. ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించాడు. మృతుడుకి భార్య శైలజ, ఒక కుమారుడు, కుమార్తె వున్నారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ద్విచక్ర వాహనం చోరీ

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పట్టణానికి ప్రధాన సెంటరైన పార్కు సెంటర్లో ద్విచక్రవాహనం చోరీకి గురైంది. పట్టణానికి చెందిన గుండా కోటేశ్వరరావు~ఱా 07జఖీ 1579 నెంబర్ గల తన హీరో హెచ్ఎఫ్ డీలక్స్ బైక్‌ను పార్క్‌సెంటర్లో పార్కింగ్ చేయగా దొంగతనానికి గురైంది. ఈ మేరకు కోటేశ్వరరావు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పట్టణంలో ద్విచక్రవాహనాల వరస దొంగతనాల పట్ల పట్టణ వాసులు ఆందోళన చెందుతున్నారు. చోరీలకు పాల్పడుతున్న వారిని పట్టుకొని కఠిన శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

## రెండు కేజీల గంజాయి స్వాధీనం

**ఇద్దరు అరెస్టు**

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండలో గంజాయి రవాణా, విక్రయాలను అరికట్టేం దుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. వినకొండ ఎస్ హెచ్ ఓ శోభన్ బాబు ఆధ్వర్యంలో ఎస్సై షమీరా భాష సిబ్బందితో కలిసి అక్రమ గంజాయి విక్రయాలపై ప్రత్యేక దష్టి సారించారు. సమాచారం మేరకు వినుకొండ పట్టణంలోని మసీద్ మాన్యంలో తనిఖీలు నిర్వహించారు. గంజాయి విక్రయిస్తున్న పులి నాగేంద్రం, శీలం నాగరాజులను పోలీసులు అదుపులోకి తీసుకొని రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వినుకొండ పట్టణంలో గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లలో పెట్టి అమ్ముతున్నట్టు పోలీస్ విచారణలో చెప్పినట్లు ఎస్సై తెలిపారు. గంజాయి విక్రయ నిందితులు పులి నాగేంద్రం, శీలం నాగరాజును అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.





## పొగాకు, నికోటిన్ వాడకం వల్ల దుష్పరిణామాలు

### వైద్యాధికారి నందకుమార్

ప్రజాశక్తి - పెదనందిపాడు

జిల్లా వైద్యాధికారుల ఆదేశాల మేరకు గురువారం పెదనందిపాడు జడ్పీ పాఠశాలలో మండల వైద్యాధికారి డాక్టర్ నందకుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పొగాకు మరియు నికోటిన్ ఉత్పత్తులను తయారు చేసే పరిశ్రమల గురించి మరియు వాటి దుష్పరిణామాలు గురించి అవగాహన కల్పించారు. అనంతరం 7, 8, 9తరగతుల విద్యార్థిని విద్యార్థులకు పొగాకు వాడకం, దుష్పరిణామాలు అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి. విజేతలైన పి. శృతి, వై. ధనుష్, డి. భువన లకు వైద్యాధికారి డాక్టర్ నందకుమార్ సర్టిఫికెట్స్ డిపార్ట్మెంట్ బ్యాగులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రావు, ఉపాధ్యాయులు చక్రవర్తి, రంగనాయకమ్మ, వ్యాయామ ఉపాధ్యాయులు మోహన రావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ లు ఎస్ ఆర్ ప్రసాద స్వామి, చెన్నయ్య,రత్న కుమారి, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. ఐ సి డి ఎస్. ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ


గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న డాక్టర్ నంద కుమార్

మానవహారం. ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్ కే మెహరున్నిసా ,ఎండి జరీనా, అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థుల తో మాదక ద్రవ్యాలకు నో చెప్పండి మంచి జీవితానికి అవునని చెప్పండి అంటూ నినాదాలు ఇస్తూ గ్రామ వీధులలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేసి డ్రగ్స్ కు దూరంగా ఉండేటట్లు చేస్తాం అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు అంగన్వాడీ టీచర్స్ ధనలక్ష్మి, అమరేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## బరంపేటలో బ్రిడ్జికి శంకుస్థాపన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట పట్టణం బరంపేటలో నూతన బ్రిడ్జికి ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం పార్కులో తాగునీటి సరఫరాను, పిల్లల ఆటల ప్రాంగణాన్ని పరిశీలించారు. నాయకులు వి.రవి, జి.అంకమ్మ చౌదరి, క్రాం కుమార్ పాల్గొన్నారు.



## విద్యార్థినికి న్యూటన్స్ కాలేజీ ఆర్థిక ప్రోత్సాహం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల పట్టణంలోని పల్నాడు జూనియర్ కళాశాల విద్యార్థిని ఉప్పుతోళ్ల లలిత ఇంటర్‌లో 959 మార్కులు సాధించి న్యూటన్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీరింగ్ (సిఎస్ఇ) బ్రాంచ్‌లోచేరారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడంలో భాగంగా మెకు కళాశాల సెక్రటరీ జున్నా శ్రీనివాసరెడ్డి ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందించారు.



## నాణ్యతా పరీక్షలకు విత్తన నమూనాలు

ప్రజాశక్తి - నకరికల్లు

మండల కేంద్రమైన నకరికల్లులోని విత్తన దుకాణాల్లో మండల వ్యవసాయ శాఖ అధికారి దేవదాసు గురువారం తనిఖీ చేశారు. విత్తన నిల్వలను, స్టాక్ రిజిస్టర్స్, బిల్ బుక్స్, సోర్స్ ఆఫ్ సప్లై తదితర అంశాలపై పరిశీలించారు. విక్రయ రసీదుపై విత్తనం రకం, లాట్ నంబర్ ఉండాలని స్పష్టం చేశారు. అధిక ధరలకు అమ్మితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. రెండు రకాల విత్తనాల నుండి నమూనాలను సేకరించారు. వీటిని పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపుతామని చెప్పారు. గుర్తింపు పొందిన డీలర్ల వద్దే విత్తనాలు కొనాలని రైతులకు సూచించారు.

## మెప్మా ఆర్పీలకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మహిళా సాధికారత లక్ష్యాన్ని సాధనలో ఆర్పీలు మరింత సమర్థవంతంగా పని చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ట్యాబ్‌లను పంపిణీ చేస్తుందని మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ) ఆర్పీ (రిసోర్స్ పర్సన్)లకు ట్యాబ్‌లను చైర్మన్‌తోపాటు కమిషనర్ వేణుబాబు గురువారం అందించారు. క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ, నివేదికల రూపకల్పన, కమ్యూనికేషన్‌ను మెరుగుపరచడానికి ఇవి సహాయపడతాయన్నారు. కార్యక్రమంలో మెప్మా సిఎం ఎం.శ్యామలదేవి, సీఈవో అంజలి పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందు పంపిణీ ప్రారంభం



ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

జీవాలకు పదో తేదీ వరకు ఉచితంగా నట్టల నివారణ మందు పంపిణీ చేస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ సత్తెనపల్లి అసిస్టెంట్ డైరెక్టర్ అనిల్‌కుమార్ తెలిపారు. మండలంలోని పెదమక్కెన, కొమెరపూడి గ్రామాల్లో జీవాలకు నట్టల నివారణ మందులు గురువారం పంపిణీ చేశారు. పెదమక్కెనలో కార్యక్రమాన్ని మార్కెట్ యార్డ్ చైర్మన్ కోమటినేని శోభారాణి శ్రీనివాసరావు, కొమెరపూడిలో కార్యక్రమాన్ని టిడిపి నాయకులు యర్రా వెంకటేశ్వరరావు ప్రారంభించారు. పెదమక్కెనలో 750, కొమెరపూడిలో 500 జీవాలకు నట్టల నివారణ మందులు వేసినట్లు కొమెరపూడి పశు వైద్యాధికారి పుల్లారెడ్డి, పశువైద్యులు శ్రీదేవి తెలిపారు. పెదమక్కెన సర్పంచ్ మందడి అన్నపూర్ణమ్మ సాంబశివరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ఎ.ముప్పాళ్ళ గ్రామంలో గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా ఉపసంచాలకులు డాక్టర్ పి.రామారావు ప్రారంభించారు. గ్రామంలో 1900 గొర్రెలకు, 100 మేకలకు నట్టల నివారణ మందులు వేశామని ఎడిఎ శ్రీనివాసమూర్తి తెలిపారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి ఎం సునీత, టిడిపి నాయకులు ఆర్.జగ్గారావు, వి.హనుమయ్య, జె.బుచ్చారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో 2100 జీవాలకు నట్టల నివారణ మందులు వేసినట్లు వినుకొండ పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ నేలవల్లి శ్రీరాములు తెలిపారు. వినుకొండ, నూజెండ్ల మండలాల పరిధిలో సుమారు 63 వేల గొర్రెలు, మేకలు ఉన్నాయని, వాటికి మందులు వేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పిట్టంబండ పశు వైద్యాధికారి డాక్టర్ అమీర్‌బాషా, బ్రాహ్మణపల్లి ఎహెచ్ అసిస్టెంట్ హనుమంతరావు, ఎల్ఎలు నాగరాజు, మౌనిక పాల్గొన్నారు.

## టిడ్కో ఇళ్లలో ఎవరైనా లేకుంటే ఇతరులకు ఇవ్వండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చిలకలూరిపేట

టిడ్కో గృహాల లబ్ధిదారులు వాటిలో ఎందుకు నివాసం ఉండడం లేదని, 4,512 ఇళ్లు నిర్మించి మౌలికవసతులు కల్పించినా ఇప్పటికీ 3,300 గృహాలు ఖాళీగా ఉండటం ఏమిటని అధికారులను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. ఈ అంశంపై మున్సిపల్ కార్యాలయంలో గురువారం సమీక్షించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో రిజిస్ట్రేషన్లు చేయించుకున్న వారంతా ఎందుకు నివాసం ఉండటం లేదో వారినే అడిగితెలుసుకోవాలన్నారు. నివాసానికి వారు విముఖంగా ఉంటే వాటిని ఇతరులకు కేటాయించాలని, ఆదేశించారు. కట్టిన వాటిని ఉపయోగించుకోపోవడం ఒకవైతే ఇంకా ఇళ్లు కావాలంటూ దరఖాస్తులు వస్తుంటాయని అన్నారు. టిడ్కో ఇళ్ల సద్వినియోగంపై సిఎం, సంబంధిత మంత్రులతో చర్చిస్తామని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. సమీక్ష అనంతరం మెప్మా సిబ్బందికి ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఆర్పీలు సమర్థవంతంగా పనిచేసి కూటమి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలన్నారు. గత ప్రభుత్వంలో మెప్మా సిబ్బందిని, డ్వాక్రా మహిళల్ని అవినీతి మంత్రి దోచ్చుకున్నారని, ఒక్కొక్కరి నుండి రూ.1000 నుంచి రూ.6,000 వరకు వసూలు చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీహరిబాబు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, గోల్డ్ శ్రీను, నాయకులు కరీముల్లా, సమాధ్ ఖాన్, రవి పాల్గొన్నారు.

## నాలుగేళ్లకు మొదలై 35 ఏళ్లపాటు ఆదాయం

- **నూరుశాతం రాయితీపై మొక్కలు సరఫరా**
- **ఆయిల్ ఫాం సాగుపై రైతులకు అవగాహన, మెగా ప్లాంటేషన్**

ప్రజాశక్తి - అమరావతి



అయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్, అవగాహన సదస్సును మండలంలోని మల్లాది గ్రామంలోని గురువారం నిర్వహించారు. ఉద్యాన శాఖ, వ్యాల్యూ ఆయిల్ అండ్ గ్యాస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉద్యాన శాఖ పల్నాడు జిల్లా అధికారి ఐ.వెంకటరావు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుకు జిల్లాలోని ఎనిమిది మండలాలను గుర్తించామని, మల్లాదిలో మెగా ప్లాంటేషన్ డ్రైవ్‌లో భాగంగా 10 ఎకరాల్లో ప్లాంటేషన్ చేశామని చెప్పారు. రాయితీలు, సాగు విధానాన్ని వివరించారు. హెక్టారు (రెండున్నర ఎకరాలు)కు 150 మొక్కలు చొప్పున ఉచితంగా ఇస్తామని, విదేశీ మొక్కలకు రూ.193, దేశీయ మొక్కలకు రూ.133 చొప్పున రూ.29 వేల రాయితీ వస్తుందని చెప్పారు. హెక్టారుకు 50 శాతం రాయితీపై నాలుగేళ్లకుగాను రూ.21 వేలకు మించకుండా రాయితీ వస్తుందన్నారు. అంతర పంట సాగు కోసం డ్రిప్ ఇరిగేషన్ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగు చేయదలచుకున్న రైతులు కచ్చితంగా నీటి వసతి, బోర్వెల్, వేసవిలోనూ నీరుంటేనే సాగు చేసుకోవాలని చెప్పారు. వాల్యూ ఆయిల్ అండ్ గ్యాస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఏరియా మేనేజర్ ఎం.నవీన మాట్లాడుతూ అమరావతి మండలంలో దాదాపుగా 150 ఎకరాల్లో రైతుల్ని ఆయిల్ ఫామ్ సాగుకి గుర్తించామన్నారు. కంపెనీ ద్వారా కలెక్షన్ సెంటర్స్‌ను ఏర్పాటు చేసి నిత్యం రైతులకు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. డాట్ సెంటర్ శాస్త్రవేత్త నగేష్ మాట్లాడుతూ మిరపలో సమగ్ర సస్యరక్షణ చర్యలపై వివరించారు. ఉద్యాన శాఖాధికారి ఎన్.సురేష్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్‌కు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు. ప్రతి ఏటా దాదాపుగా రూ.లక్ష కోట్లు ఖర్చుపెట్టి విదేశాల నుండి 150 లక్షల టన్నుల వంటనూనెను దిగుమతి చేసుకుంటున్నామని, దీని ప్రకారం ఇంకా 75 నుంచి 80 లక్షల ఎకరాల వరకు పంట సాగు చేసుకునే అవకాశం ఉందని చెప్పారు. ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన నాలుగేళ్ల నుండి కాపు మొదలై 35 ఏళ్ల వరకు నిరంతరం దిగుబడితో నికర ఆదాయం వస్తుందని తెలిపారు. తెగుళ్ళ చీడపీడల సమస్యలు మిగతా ఇతర పంటలతో పోలిస్తే చాలా తక్కువన్నారు. తుపానులు, వడగండ్ల వానలను తట్టుకుంటుందన్నారు. ఇతర పంటలతో పోలిస్తే వ్యవసాయ కూలీల అవసరం తక్కువని, ఎకరాకు రూ.లక్షకుపైగా మిగులుతుందని తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్‌కు 50 శాతం, ,70 శాతం, 90 శాతం నుంచి 100 వరకు రైతుకు ఉన్న భూమిని ఆధారంగా రాయితీ వస్తుందన్నారు. మండల వ్యవసాయ అధికారి అహ్మద్ మాట్లాడుతూ ఆయిల్ ఫాంలో అంతర పంటలుగా మినుము, మొక్కజొన్న, పెసర్లు, మిరప వేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో అమరావతి కెనాల్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ భవిరిశెట్టి వెంకటేశ్వర్లు, సాగుదారు భవిరిశెట్టి శ్రీనివాసరావు, కంపెనీ ప్రతినిధి ఎం.నవీన్, నాయకులు టి.కోటేశ్వరరావు, డ్రిప్ ఎంఎల్ఎఒ మెష నాయక్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో సంస్కరణలు చేపట్టండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - వెల్దుర్తి

మాచర్ల నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సంస్కరణకు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖాధికారులకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి సూచించారు. స్థానిక తన క్యాంప్ కార్యాలయంలో విద్యాశాఖాధికారులు, ప్రభుత్వ ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే గురువారం సమావేశమై ప్రభుత్వ పాఠశాలలో విధిగా అమలు చేయవల్సిన అంశాలపై ఆదేశాలిచ్చారు. మన బడి - మన భవిష్యత్తు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాల్లో అవకతవకలు జరగకుండా చూడాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కౌమార దశలో ఉన్న విద్యార్థులకు కెరియర్ గైడెన్స్, సోషల్ ఎవైర్నెస్‌పై ప్రత్యేక అవగాహన తరగతులను నిర్వహించాలని సూచించారు. ఇదిలా ఉండగా మాచర్ల రూరల్ మండలం పశువేములులో బెజవాడ రమేష్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.3.80 లక్షల చెక్కును బాధితుడి భార్య మరియమ్మకు ఎమ్మెల్యే అందజేశారు. మాచర్ల ఎంఇఒ ఎ.సురేష్, మాచర్ల జెడ్పీ బాలికల పాఠశాల హెచ్ఎం ఉషారాణి, ఉపాధ్యాయులు మల్లికార్జునరావు, అయేషా, నాగరాజు, బాలనాగమ్మబాయి పాల్గొన్నారు.

### పోలీసులేం చేస్తున్నారు...?



ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలంలోని ఏకోనాంపేట గ్రామంలో ఎమ్మెల్యే బ్రహ్మనందరెడ్డి పర్యటించారు. స్థానికులు తాగునీటి సమస్యపై ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం వేసిన నీటి బోర్లు నుంచి చుక్క నీరు రాకుండా వైసిపి నాయకులు అడ్డుకుంటున్నారని అన్నారు. నీటి పైపులను కోసి, నీటి మోటర్‌ను బోరు బావిలో పడేశారని చెప్పారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ ఇంత జరుగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. విజయపురిసౌత్ ఎస్సై అశోక్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. ఇటువంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై కేసు నమోదు చేయాలని కోరారు. గ్రామంలో పర్యటించి, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని సూచించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని పిచ్చి వేషాలు వేస్తే సహించబోమన్నారు.

## పొగాకు కొనుగోలులో మోసం

**ఎమ్మెల్యే చూసి వెళ్లిన తర్వాత నుండి ధర తగ్గిస్తున్న అధికారులకు : కౌలురైతు సంఘం**

ప్రజాశక్తి-చిలకలూరిపేట

కొనుగోల కేంద్రంలో ధర తగ్గిస్తూ పొగాకు రైతులకు అన్యాయం చేస్తున్నారని కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన జారీ చేశారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా రైతులను ఆదుకుంటామనింటూ పొగాకు రైతుల విషయంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చెప్పిన మాటలు నీటి మూటలయ్యాయని విమర్శించారు. మైదవోలులోని ప్రైసెస్ పార్కులు ఇటీవల పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించగా ఎమ్మెల్యే పుల్లారావు సందర్శించారని, ఆయన వచ్చి వెళ్లిన తర్వాత క్వింటాళ్ రూ.12 వేల ధరను రూ.9 వేలకు అధికారులు తగ్గించారని తెలిపారు. గురువారం 140 చక్కులు కొనుగోలు చేయగా ఒక్కదానికీ రూ. రూ.12 వేల ధర రాలేదని, రూ.6 వేలు, రూ.12 వేలు మాత్రమే ధర దక్కిందని పేర్కొన్నారు. నాణ్యత పేరుతో ధర కోస్తున్నారని తెలిపారు. వ్యాపారుల వద్ద నుండి కొనుగోళ్లను నిలిపివేయాలని, రైతుల నుండే నేరుగా రూ.12 వేలకు కొనాలని డిమాండ్ చేశారు.

# గుంటూరు ఛానల్‌లో తూటుకాడ, గుర్రపుడెక్క తొలగించాలి



గుంటూరు ఛానల్ ను రైతులతో కలిసి పరిశీలిస్తున్న పాశం రామారావు

ప్రజాశక్తి - పెదకాకాని

రైతు పక్షపాతి అని చెప్పుకునే ప్రభుత్వాలు వారి పట్ల చిత్తశుద్ధి మాత్రం కనబరచటం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు అన్నారు. గురువారం మండల పరిధిలోని నంబూరు గ్రామంలో గుంటూరు ఛానల్‌ను పరిశీలించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన పంట కాలువలను ఆధునీకరించక పోవడం విడ్డూరం అన్నారు. గ్రామంలో నుంచి ప్రవహించే గుంటూరు ఛానల్ దాదాపు 27 గ్రామాలకు సాగు, తాగునీరు అందిస్తుందని ఛానల్ నిండా తూటుకాడ, గుర్రపుడెక్క పేరుకుపోయి ఉందన్నారు. వర్షాకాలం మొదలైనా ఇంతవరకు పూడికతీత పనులు, తెగిన కట్టలకు మరమ్మతులు చేయకపోవడం, రైతుల పట్ల నిర్లక్ష్యం వహించడమే అన్నారు. నంబూరు పంచాయతీకి కోట్ల రూపాయల్లో ఆదాయం అందుతున్న గ్రామంలో ఇంకా నీటి సమస్యలు వల్ల ప్రజలు నీటిని కొనుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. గ్రామంలో నీటి చెరువులు అడుగంటు తున్నాయని వెంటనే పూడిక తీత పనులు మొదలు పెట్టాలన్నారు. అన్నదాత సుఖీభవ కౌలు రైతులకు వర్తింపచేయాలని వారికి గుర్తింపు కార్డులు ఇచ్చి పెట్టుబడి రుణాలతో పాటు సాగు కోసం 20 వేలు ఇవ్వాలన్నారు, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి ఎం శ్రీనివాస్ మాట్లాడుతు గ్రామంలోని అంబేద్కర్ నగర్, బిసి కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని వెంటనే సమస్యలు పరిష్కరించాలన్నారు. పెద్ద మురుగు కాలువ మరమ్మతులు లేక వర్షాకాలంలో పంటలు ముంపుకు గురవుతున్నాయని తక్షణమే అధికారులు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం పంచాయతీ అధికారికి మెమొరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో టి సింహాద్రి, అన్నపురెడ్డి వెంకటరెడ్డి, జొన్నల అప్పి రెడ్డి, శ్రీనివాసరెడ్డితదితరులు పాల్గొన్నారు.

# పంట ఉన్న దగ్గర కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి : రైతు సంఘం

ప్రజాశక్తి - పెదకాకాని

పొగాకును మందకొడిగా కొనుగోలు చేస్తున్నారని, రేటు కూడా తక్కువకు కొనుగోలు చేస్తున్నారని రైతు సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ అన్నారు. జిల్లా నాయకులు బిక్కి శ్రీనివాసరావు తో పెదకాకాని కొనుగోలు కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. అనంతరం అజయ్ కుమార్ మాట్లాడుతూ ఏడాది పొగాకును కొనుగోలు చేసేవారు లేక మరొకవైపు రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోనందున నాలుగు నెలలు పాటు పొగాకును రైతులు రోడ్డుమీదనే మండీలను నిలువ ఉంచుకోక తప్పలేదన్నారు. గుంటూరు జిల్లా సంబంధించి అత్యధికంగా పంట పండించిన కాకుమాను, పెదనంది పాడు ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు పెట్టకుండా ఆ మండలాల సంబంధించి పెదకాకాని సెంటర్లో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంతో రైతుల రాలేని పరిస్థితి ఉందన్నారు. ఈ పరిస్థితిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం కాకుమాను, పెదనందిపాడులో వెంటనే కొనుగోలు ఏర్పాటు చేయాలన్నారు. గుంటూరు లో రైతులు కొనుగోలు కు పొగాకు తీసుకొచ్చిన రైతులకు నిబంధనల పేరుతో రూ.12000 వేయవలసిన పొగాకును రూ. 9000 వేలు,6000 వేలు మాత్రమే వేయడంతో కొందరు రైతులు గిట్టుబాటు కాదని కొనుగోలు కేంద్రానికి రావడానికి భయపడుతున్న పరిస్థితులు వచ్చాయన్నారు. వ్యవసాయ మంత్రి ప్రారంభించినప్పుడు రూ.12,000 6,000లు ధరలు మాత్రం నిర్ణయించి అడుగు ఆకులు మాత్రం రూ. 6000 మిగిలిన అన్ని 12 వేలు ప్రకటించగా ఇప్పుడు బిన్నంగా తక్కువ ధర వేస్తున్నారన్నారు. రూ.12 వేలుకు అమ్మితేనే పెట్టుబడి మాత్రమే వస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పొగాకు రైతులకు న్యాయం చేయాలని అన్నారు. సందర్భంగా మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ తో సెల్ ఫోన్ మాట్లాడి వెంటనే కాకుమాను, పెదనందిపాడులో సెంట్రల్ లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని అన్నారు. ఆయన స్పందిస్తూ త్వరలోనే ఏర్పాటు చేస్తాను హామీ ఇవ్వడం జరిగిందన్నారు.



పెదకాకాని సెంటర్లో అధికారులతో మాట్లాడుతున్న అజయ్ కుమార్

# దళిత మహిళలపై అక్రమ కేసును ఎత్తివేయాలి

**తుళ్లూరు డిఎస్‌పి కార్యాలయంలో అర్జీ అందజేసిన ప్రజా, దళిత సంఘాలు**

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధానిలోని మందడంలో తాగునీరు సక్రమంగా సరఫరా చేయాలని అడిగిన రాజధాని దళిత మహిళలపై తుళ్లూరు పోలీసులు పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని ప్రజా సంఘాల నాయకులు, దళితులు కోరారు.ఈ మేరకు మందడంలోని డి ఎస్ పి కార్యాలయంలో గురువారం అర్జీ అందజేశారు. అసెంబ్లీకి ఆనుకొని ఉన్న మందడంలో గత మూడు నెలల నుండి మంచినీరు రాక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న మహిళలు మంచినీరు ఇవ్వమని అడగటం కూడా నేరమా..అని నాయకులు ప్రజా సంఘాల నేతలు ఎం రవి, ఎం భాగ్యరాజులు ప్రశ్నించారు. కృష్ణా నదికి ఆనుకొని ఉన్న రాజధాని లోని గ్రామాలలో మంచినీటి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత మూడు నెలలుగా మందడం దళితవాడలో మంచినీరు సరఫరా కాకపోవడం, అప్పుడప్పుడు మంచినీరు సరఫరా జరిగినా మురికి నీళ్లు రావడంతో ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని తమ దృష్టికి వచ్చిందని వారు చెప్పారు. మంచినీరు సక్రమంగా సరఫరా చేయాలని కోరుతూ దళితులు, మహిళలు పలుమార్లు అధికారులకు అర్జీలు ఇచ్చినప్పటికీ



సమస్య పరిష్కారం కాకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో మంచినీళ్లు ఇవ్వమని కోరుతూ ఆందోళన చేపట్టారని అన్నారు. రాజధాని మహిళలు అడిగిన న్యాయమైన కోరిక మంచినీళ్ల సమస్య పరిష్కారానికి అధికారులు ప్రయత్నించక పోగా మంచినీరు అడిగిన దళిత మహిళలపై అక్రమ కేసులు బనాయించడం అన్యాయమని అన్నారు.అర్జీ అందజేసిన వారిలో ఆర్టిఐ జాతీయ అధ్యక్షులు పి చంద్రమోహన్,కోలేటి అనిల్,బేతపూడి రమేష్,కుంభా ఆంజనేయులు,కట్టె పోగు సునీత, గడ్డం హదయమ్మ, జి ప్రసాద్, జి యశోద ఉన్నారు.

# రేపటి 'చలో తెనాలి'ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి - దుగ్గిరాల

28న చలో తెనాలి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ గురువారం చిలువూరు గ్రామంలో కరపత్రాలను ఆవిష్కరించరించి, ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు మాట్లాడుతూ తెనాలి పోలీసులు దళిత. మైనార్టీ యువకులపై అక్రమ కేసులు పెట్టి పోలీస్ స్టేషన్లో బహిరంగ ప్రదేశాల్లో అరికాళ్ళపై లాఠీలు విరిగేటట్లుగా అమానుషంగా దాడి చేసిన సంఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో జుడిషియల్ విచారణ జరిపించాలని కోరారు చట్ట ఉల్లంఘనకు పాల్పడిన తెనాలి టూ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ రాములు నాయక్ తెనాలి త్రీటౌన్ పోలీస్ స్టేషన్ సిఐ రమేష్ బాబు తో పాటు ఈ అరాచకములో పాల్గొన్న కానిస్టేబుల్ పై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు నేరస్తులను, అరెస్టు చేసి కోర్టుకు పంపించడమే వాళ్ళ బాధ్యత తప్ప, శిక్షించటం కాదని చెప్పారు . రాజ్యాంగంపై ప్రమాణం చేసి ప్రజాప్రతినిధులు రాష్ట్ర మంత్రులు వారి ముఖ్యంగా హెూంమంత్రి పోలీసు వ్యతిరేక చర్యలను బలపరుతు చేస్తున్న వ్యాఖ్యలపై ఉన్నత న్యాయస్థానాలు జాతీయ మానవ హక్కుల సంఘం స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరారు జూన్ 28వ తేదీన తెనాలిలో జరిగే సదస్సును రాజకీయ పార్టీ నేతలు సామాజిక ఉద్యమకారులు న్యాయవాద సంఘాలు పరుహక్కుల సంఘాలు దళిత బహుజన ప్రజా సంఘాలు మానవతావాదులు ఈ సదస్సులో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తూ సదస్సు జయప్రదం చేయాలని కోరారు కార్యక్రమంలో ఎం అంజయ్య టి రామారావు కె దావీదు ఎన్ శ్రీనివాసరావు కెప్రె మయ్య ఎన్ కష్ణ కే శ్రీరాములు కే అర్జున్ ఎన్ వెంకటేశ్వరరావు ఎన్ నరసింహారావు తదితరులు, పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - మంగళగిరి :** తెనాలి పోలీసుల అరాచకాన్ని మానవ హక్కుల ఉల్లంఘనను నిలదీస్తూ ఈనెల 28వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు తెనాలి ఐతానగర్ కమ్యూనిటీ హాల్ వద్ద జరిగే మానవ హక్కుల పరిరక్షణ సదస్సుకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కెవిపిఎస్ మంగళగిరి పట్టణ కార్యదర్శి వై కమలాకర్ అన్నారు. గురువారం పాత మంగళగిరి అంబేద్కర్ విగ్రహం వద్ద చలో తెనాలి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు దాసరి శేఖర్, కే ఆదం, వై కృష్ణ, బి ఏసోబు తదితరులు పాల్గొన్నారు.









# పంచాయతీ కార్యాలయంలో సమ్మె నోటీసు

ప్రజాశక్తి-కొల్లిపర

జూలై 9న దేశవ్యాప్త సమ్మెలో పంచాయతి కార్మికులు పాల్గొంటారని తెలియజేస్తూ కొల్లిపర పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ ఎ. లీలా కుమారికి గురువారం గ్రామపంచాయతీ ఉద్యోగుల కార్మికుల సంఘం, సిఐటియు అనుబంధం సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ములకా శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తెచ్చిందని అన్నారు. దీనికారణంగా కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కును కోల్పోతారని పేర్కొన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, స్కీముల్లో పనిచేసే వారిని కార్మికులుగా గుర్తించాలని అన్నారు. సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో గోదాసుంద రరావు, మల్లోల రమేష్, పుత్తూరు ఏసుపాదం, కొల్లిపర కోటేశ్వరరావు, గోదా ఏసు పాదం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయ ప్రదం చేయాలని సిఐటి యు జిల్లా కార్యదర్శి కొల్లిపర బాబు ప్రసాద్ అన్నారు. స్థానిక చెంచు పేట ప్రజాసంఘాల కార్యాలయంలో గురువారం నిర్వహించిన డివిజన్ కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్ సంఘాలతో ఢిల్లీలో నిర్వహించే సమా వేశంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా హక్కుల పరిరక్షణ కోసం సమ్మె జరుగుతుందన్నారు. సమ్మె అనంతరం జరిగే కార్మిక ప్రదర్శనలో ప్రతి కార్మికుడు తన కుటుంబ సభ్యులతో కలిసి ర్యాలీలో పాల్గొనాలన్నారు. డివిజన్ కార్యదర్శి షేక్ హుస్సేన్ వలి, కె రవికుమార్, కె నాగేశ్వరరావు, వర్ధన్, జోనేష్, శ్రీనివాసరావు, ఆంజనేయులు, సాంబశివరావు, ప్రసాద్, మరియమ్మ, రెడ్డి రాధా, ఈశ్వరి, మున్సిపల్, దాల్మిల్, రాడ్ బెండింగ్, సెంట్రింగ్, తాపీ తదితర యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



# ఫోర్టిఫైడ్ బియ్యంపై అవగాహన

ప్రజాశక్తి- తాడేపల్లి

"ఫోర్టీఫైడ్" రైస్ పై ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని భారత ఆహార సంస్థ (ఎఫ్ సి ఐ) కృష్ణ కెనాల్ డిపో మేనేజర్ కుబేర, మేనేజర్ క్యాసి వాగ్య చెప్పారు. గురువారం సాయంత్రం తాడేపల్లి అంజిరెడ్డి కాలనీ అంగన్వాడీ కేంద్రంలో ఫోర్టీ ఫైడ్ రైస్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎఫ్ సి ఐ కష్ణ కెనాల్ డిపో మేనేజర్ కుబేర, మేనేజర్ క్యాసి వాగ్య మాట్లాడుతూ దేశ ఆహార భద్రతను కాపాడుకునేందుకు భారత ఆహార సంస్థ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. బియ్యం ఇతర ఆహార ధాన్యాలతో ఫోర్టీఫైడ్ రైస్ కెర్నల్స్ కలిపి సరఫరా చేయడం ద్వారా పోషక లోపాన్ని నివారించవచ్చని కేంద్రం గుర్తించిందని చెప్పారు. బియ్యానికి ఐరన్,జింకు,ఫొలిక్ యాసిడ్ విటమిన్ బి12 వంటి విటమిన్లు పోషకాలను కలిపిన కెర్నల్స్ మారుస్తారని అన్నారు.ప్రతి క్వింటాలు బియ్యానికి ఒక కిలో ఫోర్టీఫైడ్ రైస్ కెర్నల్స్ కలుపుతారని అన్నారు.ఫోర్టిఫికేషన్ బియ్యం గర్భిణీ స్త్రీలకు మహిళలకు, పిల్లలకు,బాలింతలు తదితర వారికి చాలా అవసరమని చెప్పారు.వీరి కోసమే కేంద్ర ప్రభుత్వం సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా భారత ఆహార సంస్థలో జరిగే ధాన్యం సేకరణ విధానం, శాస్త్రీయ పద్ధతిలో భద్రపరిచే విధానం, ఆహార ధాన్యాల సరఫరా, ఫోర్టీఫికెషన్ ఆహార భద్రత కొరకు తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ సి ఐ కష్ణ కెనాల్ డిపో సిబ్బంది,అంగన్వాడి టీచర్లు ఆయాలు స్థానిక మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

## ఫ్లోరోసిస్ నివారణకు కాల్షియం, 'సి'విటమిన్ పదార్థాలు తీసుకోవాలి

**ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్**



చిన్నారులకు ఫ్లోరోసిస్ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న చిత్రం

క్యాల్షియం, సి విటమిన్ అధికంగా ఉండే పదార్థాలు తీసుకోవటంతో ఫ్లోరోసిస్ వ్యాధిని నివారించ వచ్చని గుంటూరు జిల్లా ఫ్లోరోసిస్ నియంత్రణ అధికారి డాక్టర్ గిరిధర్ కుమార్ అన్నారు. ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నందిగం - 1 ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మందిరము జాతీయ ఫ్లోరోసిస్ నియంత్రణ, నివారణ కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంటూరు జిల్లా ఫ్లోరోసిస్ నియంత్రణ అధికారి డాక్టర్ గిరిధర్ కుమార్ హాజరయ్యారు. పాఠశాలల్లో చదువుతున్న 3,4,5 తరగతి పిల్లలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని. గ్రామాల్లో కమ్యూనిటీ సర్వే చేయాలని సూచించారు. నివారణలో భాగంగా రక్షిత త్రాగునీరు మరియు కాల్షియం, విటమిన్-ఇ, విటమిన్ - సి అధికంగా ఉన్న పండ్లు ,కూరగాయలు తీసుకోవాలన్నారు. అవగాహన కార్యక్రమంలో వైద్యాధికారి పి. గౌతమి ఆరోగ్య విస్తరణ అధికారి పి. శ్రీనివాసరావు, ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్త జ్యోతి, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

## టిడిపి బలోపేతానికి కృషి చేయాలి : ఎమ్మెల్యే కన్నా

**ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్**

తెలుగుదేశం పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. సత్తెనపల్లి పట్టణం లోని కాకతీయ కల్యాణ మండపంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ సమావేశం గురువారం జరిగింది. నూతనంగా ఎన్నికైన నియోజకవర్గ మండల అనుబంధ కమిటీలకు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే తనయుడు గుంటూరు మాజీ మేయర్ కన్నా నాగరాజు పుట్టిన రోజు సందర్భంగా కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు నియోజకవర్గ పరిశీలకులు తాతా జయప్రకాష్ నారాయణ, సంస్థాగత ఎన్నికల పరిశీలకులు కనుమూరి అనంతలక్ష్మి, సాతులూరి కుమార్, మద్దూరి వీరారెడ్డి, షేక్ షరీఫ్, అక్కిపల్లి బాలయ్య, పార్టీ అనుబంధ కమిటీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫర్టిలైజర్స్ & పెస్టిసైడ్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**ప్రజాశక్తి - వినుకొండ**

స్థానిక ఫర్టిలైజర్స్ & పెస్టిసెడ్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ప్రమాణ స్వీకారం గురువారం ఘనంగా జరిగింది. వజ్రాల వెంకట నాగిరెడ్డి పాల్గొని ప్రమాణ స్వీకారం చేయించారు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై, నూతనంగా ఎన్నికైన అధ్యక్షులుగా కొండపల్లి బ్రహ్మయ్య, గౌరవ అధ్యక్షులు కట్టమూరు శ్రీనివాసరావు, సెక్రటరీగా మాదాల శివ కోటేశ్వరరావు ట్రెజరర్ బింగి కఅష్ణమూర్తి ఉపాధ్యక్షులు పశువులేటి ఏడుకొండలు జాయింట్ సెక్రటరీ సుగ్రీవ మల్లికార్జునరావు ఈ కార్యవర్గ సభ్యులను అభినందించారు. జీవీ మాట్లాడుతూ నూతన కార్యవర్గం రైతులప్రయోజనాలను పరిరక్షిస్తూ, వారికి మరింత మెరుగైన సేవలను అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు అసోసియేషన్ సభ్యులు, నాయకులు రైతులు పాల్గొన్నారు.

# ఇది ప్రాథమిక ఆరోగ్య కేంద్రమే





బూత్ బంగ్లాను తలపిస్తున్న ప్రాథమికి ఆరోగ్య కేంద్రం, ప్రాంగణమంతా పిచ్చిమొక్కలతో నిండిన దృశ్యం

**ప్రజాశక్తి - అమరావతి**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి మురుగునీరు నిలవ లేకుండా చేసుకోవాలి పిచ్చి మొక్కలు పెరగకుండా చూసుకోవాలి అంటూ సూక్తులు చెప్పే ఆరోగ్య శాఖకు వారికి మాత్రం ఇవేమీ పట్టనట్టు ఉంది. అమరావతి గోపాల్ నగర్‌కు చెందినటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ అపరిశుభ్ర వాతావరణం నెలకొని ఉంది. ఒకపక్క ప్రభుత్వం యోగా చేస్తే ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోమని చెబుతుంటే గోపాల్ నగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మాత్రం తమకేమీ పట్టనట్టు ఆరోగ్య కేంద్రం పరిసరాలను కూడా శుభ్రం చేయడం మర్చిపోయారు. అనారోగ్యంతో ఆరోగ్య కేంద్రానికి వస్తే ఆరోగ్యం బాగుపడటం ఏమోగానీ కొత్త రాగాలు ఎక్కడ వస్తాయో అంటూ ప్రజలు భయపడుతున్నారు.












చిలకలూరిపేటలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అర్బన్ సీఐ రమేష్, రొంపిచర్లలో, ఎ.ఎం.రెడ్డి కళాశాలలో కళాశాలలో ర్యాలీ, ఎన్ఇసి కళాశాలలో అవగాహన కల్పిస్తున్న పోలీసు సిబ్బంది

# యువత డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండాలి

**ప్రజాశక్తి-చిలకలూరిపేట**

యువత డ్రగ్స్, గంజాయి వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని అర్బన్ సిఐ రమేష్ అన్నారు. స్థానిక పండరీపురంలోని విఆర్‌విజి పాఠశాలలో గురువారం యాంటి డ్రగ్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ రమేష్ మాట్లాడారు. ఈ అవగాహన సదస్సులు విద్యార్థులకు మాదక ద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే నష్టాలను తెలి యజేసి, వారిని సరైన మార్గంలో నడిపించ డానికి ఎంతగానో దోహదప డతాయన్నారు. కార్యక్రమంలో ఎస్.ఐ. రహమతుల్లా ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - పల్నాడు జిల్లా**

రొంపిచర్లలో పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ కార్యక్రమం జరిగింది. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుండి చెరువు కట్ట సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ పి.జగన్ నరసింహారెడ్డి, తహశీల్దార్ బి.నిర్మల, ఎండిఓ కె.మాత్యుబాబు, విఆర్ఓ సంఘం అధ్యక్షులు మహంకాళి సాంబశివరావు, గ్రామ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఏఎం రెడ్డి కళాశాల ఆధ్వర్యంలో..**

నరసరావుపేట ఏఎం రెడ్డి స్మారక పార్మసీ కళాశాల విద్యార్థినీ విద్యార్థుల ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణం లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాస రెడ్డి మాట్లాడారు. ఈ ర్యాలీలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.భార్గవ్, భూషణ్‌రావు, డాక్టర్ లక్ష్మీసురేఖ, విభాగాధిపతులు, ఆధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఎన్ఇసిలో..**

నరసరావుపేట ఎన్ఇసి కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ మిట్టపల్లి రమేష్ బాబు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు, రూరల్ పోలీస్ స్టేషన్ సిఐ రామకృష్ణ, ఎస్ఐలు సిహెచ్. కిషోర్, ఫాతిమా, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్**

మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాసనం చేసుకోవద్దని సత్తెనపల్లి ఎక్సైజ్ సిఐ పి.విజయ్ కుమార్ విద్యార్థులకు సూచించారు. ధూళిపాళ్ల లయోలా ఇంజనీరింగ్ కళాశాలలో మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. సీనియర్ న్యాయవాది మాజీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బగ్గి నరసింహారావు, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.లక్ష్మణరావు మాట్లాడారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ నాగలక్ష్మి లయోలా కాలేజీ మేనేజ్మెంట్ అజయ్ అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - మాచర్ల రూరల్**

విద్యార్థులు మత్తు పదర్థాలకు దూరంగా ఉండాలని అర్బన్ సిఐ ప్రభాకర్‌రావు అన్నారు. పట్టణంలో పలు విద్యా సంస్థల విద్యార్థులతో కలిసి మత్తు పదర్థాలకు వ్యతిరేకంగా యువత మేలుకో-భవితను మలుచుకో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ ఎస్ఐ సంధ్యారాణి, వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**కృష్ణవేణి జూనియర్ కాలేజిలో**

మాదకద్రవ్యాలు అమ్మినా, కొనుగోలు చేసినా నేరమని, నేరం రుజువు అయితే శిక్ష తప్పదని న్యాయమూర్తి శ్రీనివాసకళ్యాణ్ స్పష్టం చేశారు. మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాల నందు మాదక ద్రవ్యాల వినియోగ వ్యతిరేక దినోత్సవంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరామయ్య, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు వై.రమేష్ బాబు, కార్యదర్శి పి.అనిల్, సీనియర్ న్యాయవాది వై.కృష్ణమూర్తి, మండల్ న్యాయ సేవా కమిటీ సభ్యులు మెట్టు గోవింద రెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-ముప్పాళ్ల**

మాదకద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవితం గడపాలనీ ఎంపిడివో రత్నం అన్నారు. మండలంలోని అన్ని శాఖల సమన్వయంతో ఆయా శాఖల ఆధ్వర్యంలో గురువారం మండల పరిషత్తు కార్యాలయం వద్ద మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల తహశీల్దార్ నగేష్, డిటి లక్ష్మీ ప్రసాద్, ఏఎస్ఐ నవరాజ్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ అనంత లక్ష్మి పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - బెల్లంకొండ**

డ్రగ్స్ లాంటి వ్యసనాలు యువతను మానసికంగా, శారీరకంగా నాశనం చేస్తున్నాయని బెల్లంకొండ ఎస్ఐ ప్రవీణ్ అన్నారు. గురువారం మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ర్యాలీ. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, కార్యాలయ సిబ్బంది, తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - వినుకొండ**

కూటమి ప్రభుత్వం వచ్చిన దగర్నుంచి డ్రగ్స్ రహిత రాష్ట్రం కోసం తీసుకుంటున్న చర్యల్లో 99 శాతం విజయం సాధించామని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. పట్టణంలో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీని గురువారం నిర్వహించారు. జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ మాదకద్ర వ్యాల్లేని రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లాలనే లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, నాయకులు, మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్, సిఐ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-ఈపూరు**

ఈపూరు గ్రామంలో మండల స్థాయి అధికారులు మానవహారం గా ఏర్పడి ప్రజలకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ వద్దు జీవితమే ముద్దు అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై కె శ్రీనివాసరావు ఎస్సై ఎం ఉమామహేశ్వరరావు తహసిల్దార్ ఎ నళిని, ఎంపీడీవో ప్రసాద్ బాబు, ఎంఈఓ రామ తులసి, టిడిపి నాయకులు అయినాల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - నకరికల్లు.**


ఎంపీడీవో కార్యాలయంలో డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వై జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ పుల్లారావు యువత అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్, కొండారెడ్డి, ఈఓపిఆర్డి , కొమ్మవరపు ప్రసాద్, అంగన్వాడి సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు సిబ్బంది, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - పెదకూరపాడు**

డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు వినియోగిస్తే మానవ అవయవాలను దెబ్బతీస్తాయని పెదకూరపాడు ఎక్సైజ్ సీఐ వి.శ్రీనివాసులు అన్నారు. గురువారం స్థానిక కాకతీయ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హుస్సేన్, కళాశాల ప్రిన్సిపల్ అశోక్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.










# రాష్ట్రంలో శ్రీనిధి బ్యాంక్ కార్యకలాపాలు దేశానికే ఆదర్శం

- రాష్ట్రంలో శ్రీనిధి బ్యాంక్ కార్యకలాపాలు దేశానికే ఆదర్శం
- జిల్లా గ్రామీణాభివఅద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ టి.విజయలక్ష్మి
- మైక్రో ఫైనాన్స్ కబంధహస్తాల నుంచి మహిళలకు విముక్తి
- డ్వాక్రా మహిళలకు రెండు రోజుల్లోనే లక్ష రూపాయల లోన్
- కార్యక్రమాన్ని అధ్యయనం చేయడానికి వచ్చిన బీహార్ ప్రతినిధులు

**ప్రజాశక్తి - పెదకాకాని**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళల ఆర్థిక పరిపుష్టికి అమలు జరుగుతున్న శ్రీనిధి బ్యాంక్ చేస్తున్న కార్యక్రమాలు దేశంలో మరి ఎక్కడా లేవని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.విజయలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక లూధరగిరిలో డ్వాక్రా మహిళలు నిర్వహిస్తున్న పరిశ్రమల గురించి, వారికి కావాల్సిన పెట్టుబడుల గురించి ఆమె వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డ్వాక్రా మహిళల కోసం వారి కుటుంబాల ఆర్థిక అభివృద్ధి కోసం శ్రీనిధి బ్యాంక్ పలు కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, గతంలో మైక్రో ఫైనాన్స్ పేరుతో ప్రైవేటు సంస్థలు 25 శాతం నుండి 35 శాతం వరకు రుణాలపై వడ్డీలు విధించి వారిని ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టి కట్టలేని గృహిణులను మానసికంగా శారీరకంగా హింసించిన ఘటనలు కోకొల్లలు అన్నారు. నేడు డ్వాక్రా మహిళలు తమ చేతివృత్తులు,తమ జీవనోపాదుల కోసం కావలసిన సామాగ్రిని శ్రీనిధి బ్యాంక్ లక్ష రూపాయలలోపు రుణాలను రెండు రోజుల్లోనే అందిస్తుంది అని మైక్రో ఫైనాన్స్ కబంధహస్తాలలో వారు చిక్కుకుని అవసరం ఇక లేదన్నారు. ఈ బ్యాంకు ద్వారా మహిళలకు 11శాతం వడ్డీకే రుణాలు ఇస్తుంది అని,అలాగే


డ్వాక్రా మహిళలతో మాట్లాడుతున్న పిడి టి.విజయలక్ష్మి, బీహార్ ప్రతినిధులు

వారి కుటుంబాల్లో చదువుకునే పిల్లల అవసరాల కోసం నాలుగు శాతం వడ్డీకే రుణం అందిస్తుంది అన్నారు. శ్రీనిధి బ్యాంక్ 600 కోట్లతో రుణాలు ఇవ్వడం మొదలు పెట్టి నేడు రాష్ట్రంలో 6000 కోట్లకు మహిళలకు రుణాలు ఇవ్వడం జరుగుతుంది అంటే సంతోషంగా ఉంది అన్నారు.నేడు శ్రీనిధి బ్యాంక్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకొని తమ రాష్ట్రంలో ఇలాంటి కార్యక్రమాలు అమలు చేయడానికి బీహార్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్ పుష్పెందర్ సింగ్ తివారి, అశుతోష్ కుమార్ శ్రీనిధి అధ్యయన కార్యక్రమానికి వచ్చి స్వయంగా డ్వాక్రా మహిళలతో మాట్లాడుతున్నారు అంటే శ్రీనిధి బ్యాంక్ కీర్తి నలుదిశలా వ్యాపించింది అని ఆమె హర్షం వ్యక్తం చేశారు. అనంతరం బీహార్ నుంచి వచ్చిన ప్రతినిధులు పొదుపు సంఘాలతో వారు చేస్తున్న కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకుని తమ రాష్ట్రంలో కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు డిజిఎం ధర్మేంద్ర, ఏజిఎం ఎస్.చార్లెస్ హర్షవర్ధన్, సీసీ గోపీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు ముందుగానే రేషన్ పంపిణీ

### -పంపిణీని పర్యవేక్షించిన తహశీల్దార్

**ప్రజాశక్తి - తెనాలి**


రేషన్ పంపిణీ పరిశీలిస్తున్న తహశీల్దార్

వృద్దులకు ముందుగానే రేషన్ పంపిణి చేస్తున్నట్లు తహశీల్లార్ తహశీల్దార్ కె.వి. గోపాలకృష్ణ తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో సమూల మార్పులకు అధికారులు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే రేషన్ పంపిణీ వాహనాలను నిలిపివేసి, పాత పద్ధతిలో రేషన్ షాపుల ద్వారా నిత్యావసరాలను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రతినెల ఒకటవ తేదీ నుంచి రేషన్ పంపిణీ ప్రారంభమవుతుంది. షాపులలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుంచి 8 గంటల వరకు డీలర్లు అందుబాటులో ఉండి సరుకుల పంపిణీ చేయాల్సి ఉంది. ఆ ప్రకారం రేషన్ డీలర్లకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా 65 సంవత్సరాల పైబడిన వఅద్ధులకు ఇంటికి వెళ్లి రేషన్ పంపిణీ చేయాలన్నది ప్రభుత్వ సంకల్పం. తహశీల్దార్ గోపాలకృష్ణ మాట్లాడుతూ అధికారుల గణాంకాల ప్రకారం పట్టణ పరిధిలో 64, రూరల్ పరిధిలో 46 రేషన్ షాపులు ఉన్నాయని, ఆయా షాపుల పరిధిలో వఅద్ధులకు ఇంటింటికి వెళ్లి సరుకులు పంపిణీని పర్యవేక్షించేందుకు డీలర్ తో పాటు సచివాలయం నుంచి ఒక ఉద్యోగిని/విఆర్వోను కేటాయించారు. ఈ నేపథ్యంలో గురువారం వృద్ధులకు ఇంటికి వెళ్లి రేషన్ అందించే కార్యక్రమాన్ని తహశీల్దార్ ప్రారంభించారు. ఇటీవల నిర్వహించిన పి జి ఆర్ ఎస్ లో నందివెలుగు కు చెందిన మహిళ గత నెల కూడా తనకు రేషన్ అందలేదని ఫోన్ ద్వారా చెప్పిన నేపథ్యంలో ఆమెను నేరుగా కలిసి రేషన్ అందించినట్లు తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తహసిల్దార్ చెప్పారు. ఆయన వెంట పలువురు రెవెన్యూ, సచివాలయ సిబ్బంది న్నారు.

## యుపిహెచ్‌సిలో మలేరియా మాసోత్సవము

**ప్రజాశక్తి - తాడేపల్లి**

మలేరియా మాసోత్సవం కార్యక్రమంలో భాగంగా తాడేపల్లి డ్రైవర్స్ కాలనీ యుపిహెచ్‌సి పరిధిలో గురువారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో యుపిహెచ్‌సి వైద్యులు డాక్టర్ మానస మంజరి మాట్లాడారు. ముఖ్యంగా ప్రస్తుత వాతావరణ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని వర్షాలు పడుతున్న నేపథ్యంలో మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ తదితర అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలని శుభ్రంగా ఉంచుకోవాలి అని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా దోమతెరలు మరియు మంచి నీటిని కాచి చల్లార్చి వడపోసి త్రాగాలని, జ్వరము అని తెలిసిన వెంటనే సమీపంలో ఉన్న ఆశా కార్యకర్తను,మరియు ఏఎన్ఎం లను కలిసి రక్తం నమూనాను పరీక్షించుకొని తగినటువంటి



మలేరియా అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది

చికిత్సను తీసుకొని జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి సిబ్బంది ప్రజలు మరియు తాడేపల్లి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీ సుధీర్, హెచ్ వి శ్రీలక్ష్మి, మరియు హెల్త్ అసిస్టెంట్ జయరాజు ల్యాబ్ టెక్నీషియన్ రామోజీ పాల్గొన్నారు. అనంతరం అందరితో కలిసి ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు.

## ఇండస్ట్రీ 5.0 విజన్‌పై ఎన్‌ఆర్‌ఐలో అవగాహన సదస్సు

**ప్రజాశక్తి - మేడికొండూరు**


మాట్లాడుతున్న డైరెక్టర్ బాబు

స్థానిక ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాలలో ఇండస్ట్రీ 5.0విజన్ అనే అంశంపై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంపెనీ సీనియర్ డైరెక్టర్ తురుమళ్ళ బాబు అధ్యక్షత వహించారు. కార్యక్రమను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటిలి జెన్స్ కలిపి అభివఅద్ధి చేసినా, కొన్ని కోట్ల డయోట్స్ నిర్మించిన చిప్స్ ద్వారా అతి తక్కువ ఉద్యోగస్తులతో అత్యధిక అభివృద్ధి సాధించవచ్చునని తెలియజేశారు. ఏఐ , ఎమ్ఐ ద్వారా అనేక ఆవిష్కరణలు సాధించి, నూతన ఆవిష్కరణకు నాంది పలక వచ్చునని అన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల అకాడమిక్ డైరెక్టర్ కోట శ్రీనివాస్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఐఐటి ఖరగ్పూర్‌లో ఎలక్ట్రానిక్స్ విభాగంలో ఎంటెక్ పూర్తి చేసి ఒక గొప్ప చిప్ డిజైనింగ్ కంపెనీకి డైరెక్టర్‌గా ఎదగడం ఎంతో సంతోషదాయకమని తెలియజేశారు. ఈక్రమంలో గవర్నమెంట్ పాలిటెక్నిక్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ పూర్ణ శేఖర్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరంగా ఇప్పటికప్పుడు విద్యార్థులు అందిపుచ్చుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిడికిటి తిలక్ బాబు. ప్రిన్సిపాల్ డి సంజయ్, ఏవో సీతారామయ్య, ప్రిన్సిపల్ శ్రీహరి, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలు, మాదకద్రవ్యాలతో పెడదోవ పడుతున్న యువత

**ప్రజాశక్తి-తెనాలిరూరల్**

చెడు వ్యసనాలు, మాదకద్రవ్యాలు కారణంగా యువతరంలో పెడదోవ పడుతున్నారని మూడవ పట్టణ సిఐ ఎస్ రమేష్ బాబు అన్నారు. గురువారం స్థానిక ఉమేష్ చంద్ర విగ్రహం నుంచి చెంచుపేట బ్రిడ్జి వరకు నో డ్రగ్స్ అంటూ యాంటీ డ్రగ్స్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీలో జెఎంజె కళాశాల విద్యార్థులు పాల్గొని మానవహారం ఏర్పాటు చేశారు. సిఐ రమేష్ బాబు మాట్లాడుతూ నిషేధిత మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎన్.ప్రకాశరావు, కానిస్టేబుల్ మురళి, జె.ఎం.జె కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - మంగళగిరి రూరల్**

ఆత్మకూరు నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో పలు అవగాహన కార్యక్రమాలను గురువారం మాదకద్రవ్యాల






తెనాలి, మంగళగిరిలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నివారణ దినోత్సవం నిర్వహించారు. లైబ్రరీ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వక్తృత్వ పోటీ నిర్వహించారు. ఈ పోటీలకు సిస్టర్. వీనా న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. అనంతరం విజేతల్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లైబ్రేరియన్ ఎస్.కె. రేష్మా , లైబ్రరీ కమిటీ సభ్యులు, కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ జి..నిర్మలజ్యోతి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.పాముల రెడ్డి, సోషల్ మీడియా సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ షేక్ ఆశా బేగం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రేఖా నరేష్ బాబు, అధ్యాపకులు, విద్యార్థులు, కోఆర్డినేటర్లు బి. సంజన, కార్తికేయ, కె.హర్షవర్ధన్, కె.ప్రణీత్, సీతారాం, కె. చంద్రశేఖర్, జి. ఉమామహేశ్వరరావు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రేఖా నరేష్ బాబు పాల్గొన్నారు.


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

## మాదక ద్రవ్యాల వినియోగంపై విద్యార్థులకు అవగాహన

**ప్రజాశక్తి - చేబ్రోలు**

పొగాకు, మాదక ద్రవ్యాల ప్రపంచవ్యతిరేక దినోత్సవాన్ని శుక్రవారం చేబ్రోలులో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్య అధికారి పి.శైలజ మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్ఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారిణులు డాక్టర్ ఊర్మిళా దేవి, డాక్టర్ శైలజ, ఎస్ ఎన్ జి స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆర్.చలపతి రావు, ఉపాధ్యాయులు విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థినికి మంత్రి ఆర్థిక సహాయం

**ప్రజాశక్తి - దుగ్గిరాల**



మండలంలోని రేవేంద్రపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని గంప ఉమామహేశ్వరికి ఐటి , విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ 91,413 రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారం అందించారు. పదవ తరగతిలో మండల స్థాయిలో ఎక్కువ మార్కులు పొందిన వారికి అసెంబ్లీ ఎన్నికల్లో తనకు ఎంత మెజార్టీ వస్తుందో అంత మొత్తాన్ని నగదు బహుమతిగా అందజేస్తామని ఆయన విద్యార్థిని విద్యార్థులకు వాగ్దానం చేసి ఉన్నారు. ఉమామహేశ్వరికి మండలంలో అత్యధికంగా 575 మార్కులు వచ్చాయి. దీనితో ఆయన శుక్రవారం ఉండవల్లి లోని తన నివాస గఅహంలో ఎంపీటీసీ కొప్పుల మధుబాబు ప్రధానోపాధ్యాయుడు హెచ్ కఅష్ణారావు సమక్షంలో ఈ నగదు బహుమతిని అందజేశారు. ఈ విద్యార్థినికి ఇటీవల నూజివీడు కాలేజీలో త్రిపుల్ ఐటీలో సీటు లభించింది. నాలుగేళ్ల క్రితం తండ్రి చనిపోగా తల్లి సహకారంతో తమ చదువును కొనసాగిస్తోంది.

## రైతు బొడ్డు సాంబయ్య కన్నుమూత

**ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్**

ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి గ్రామానికి చెందిన రైతు బొడ్డు సాంబయ్య(84) బుధవారం రాత్రి అనారోగ్యంతో ఆయన నివాసంలో మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. సౌమ్యుడిగా వ్యవసాయ కుటుంబగా పేరొందిన సాంబయ్య మృతి పట్ల పలువురు గ్రామస్తులు రైతులు సాంబయ్య మఅతదేహాన్ని గురువారం సందర్శించి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కుంచనపల్లి గ్రామ కార్యదర్సులు అమిశెట్టి రంగారావు, కాజా వెంకటేశ్వరరావు, జనసేన తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, జనసేన గ్రామ అధ్యక్షులు మేకల రాజా, బొడ్డు మహేంద్ర, కొవ్వూరి సురేష్, గ్రామస్తులు శ్రీనివాసరెడ్డి, గౌరా శ్రీను, సాంబయ్య కుమారులు బొడ్డు బలరాం కృష్ణ, బొడ్డు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యపనులను పరిశీలించిన చైర్‌పర్సన్

**ప్రజాశక్తి - తెనాలి**

పట్టణంలో చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య పనులను మునిసిపల్ చైర్పర్సన్ తాడిబోయిన రాధిక గురువారం పరిశీలించారు. స్థానిక 30వ వార్డులో చేపట్టిన మెయిన్ డ్రెయిన్ పూడికతీత పనులను ఆమె స్వయంగా పరిశీలించారు. పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కొమరాబత్తుని జయపాల్, మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ వి మహాలక్ష్మిపతి, టౌన్ ప్లానింగ్ అధికారి సాంబశివరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీ నారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజధానిలో భూసేకరణపై పునరాలోచించాలి

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**ప్రజాశక్తి-గుంటూరు**

రాజధాని ప్రాంతంలో మరో 40వేల ఎకరాలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్న తరుణంలో రైతుల్లో అనేక అపోహలు ఉన్నాయని, ప్రభుత్వం పునరాలోచించుకోవాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. గురువారం గుంటూరు సిపిఐ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అమరావతి కోసం మొదట తీసుకున్న 33వేల ఎకరాలను ఇంత వరకూ అభివృద్ధి చేయలేదని, అక్కడ భవన నిర్మాణాలుగానీ, రైతుల ప్లాట్ల అభివృద్ధిగానీ చేయకుండా ఇప్పుడు మరో 40వేల ఎకరాలు అంటే రైతుల్లో అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. మూడు పంటలు పండే భూములను అభివృద్ధి పేరుతో బీడు భూములుగా మారిస్తే భవిష్యత్‌లో ఆహార కొరత ఏర్పడుతుందన్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు బనకచర్ల ప్రాజెక్ట్‌ను అనవసరంగా రాజకీయ వివాదంగా మార్చటం సరికాదన్నారు. సముద్రంలోకి వెళ్తున్న నీటిని వినియోగించుకునే ప్రాజెక్ట్ మంచిదేనని, ప్రజలకు ముందుగానే సమగ్ర అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో హంద్రినీవా, వెలుగొండ వంటి ప్రాజెక్టులు పూర్తికాకుండానే కొత్త ప్రాజెక్టులకు నిధులు కేటాయించటాన్ని ఆయన తప్పుబట్టారు. మాదక ద్రవ్య రహిత రాష్ట్రం కోసం చిన్న చిన్న దుకాణాల్లో దొరుకుతున్న పాన్‌మసాలా, గుట్కాలాంటి పదార్థాలను నియంత్రించాలన్నారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ పాల్గొన్నారు.







## జీ ప్యాట్‌లో చలపతి విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి-గుంటూరు**

జిప్యాట్-2025 పరీక్షా ఫలితాలలో చలపతి ఫార్మసీ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో 181 వ ర్యాంకు, 932 ర్యాంకు వంటి ఉత్తమ ర్యాంకులు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు తెలిపారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ జీప్యాట్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు 8 మంది జాతీయ ర్యాంకులు సాధించారన్నారు. జే తనుజ భాగ్యశ్రీ 181, ఇ.ఉమామహేశ్వరి 932, సిహెచ్ వీరమోహన్‌రెడ్డి 1384, వి. ఫణీంద్ర 2453, ఆర్.లక్ష్మీపతి 3897, ఆర్. బాలరా 4607, ఎస్.చాందిని 5446, పి. వినయ్‌కుమార్ 5694 ర్యాంకులు సాధించారని తెలిపారు. ర్యాంకర్లను చలపతి విద్యా సంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు అభినందనలు తెలిపారు.



# మోడి వల్ల రాష్ట్రానికి ప్రయోజనం లేదు

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ అసమర్ధ ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయగల సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందని విభజన నవ్యాంధ్ర రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల అన్నారు. గురువారం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో ఆమె పర్యటించారు. నరసరావపేట వచ్చిన ఆమెకు డిసిసి పల్నాడు జిల్లా అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ప్రకాష్ నగర్‌లోని భువనచంద్ర టౌన్ హాల్ లో ఏర్పాటు చేసిన పార్టీ జిల్లా విస్తృత సమావేశంలో ఆమె మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ప్రధానంగా బిజెపిని, బిజెపితో కుమ్మక్కైనా కూటమి పార్టీల విధానాలు, రాజకీయ లబ్ది కోసం బిజెపి పై నోరు మెదపని ప్రతిపక్ష వైసిపి విధానాలను ప్రజలకు వివరించి చైతన్యం నింపాలన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో షర్మిల మాట్లాడుతూ కాంగ్రెస్ విస్తరణకు కార్యాచరణ రూపొందించేందుకు నాయకుల వద్ద సలహాలు, సూచనలు తీసుకున్నామని తెలిపారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ బలపడటం రాజకీయ అవసరమని దేశ, రాష్ట్ర భవిష్యత్తు కాంగ్రెస్ చేతుల్లోనే ఉందన్నారు. మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల నుండి అధికారంలో ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉపయోగం ఏమి లేదన్నారు. రాష్ట్ర రాజధాని పనులకు కేంద్రం ఆర్థిక సహాయం చేయాల్సి ఉన్నప్పటికీ అప్పులే ఇస్తుందని, బహుళార్ధక సాధక ప్రాజెక్టు పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా కేంద్రం పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర విభజన హామీలను తుంగలో తొక్కిన బిజెపి తో తత్సంబంధాల కోసం టిడిపి, జనసేన, వైసిపి లు రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామన ప్రభాకర్, అధికార ప్రతినిధి నాగరాజ, కాంగ్రెస్ రాష్ట్ర స్పోర్ట్స్ సంఘం అధ్యక్షులు కమలాకర్, మాచర్ల, గురుజాల, వినుకొండ, పెదకూరపాడు, చిలకలూరిపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు వై. రామచంద్రారెడ్డి, టి.యల మందారెడ్డి, బి.రామాంజనేయులు, పి.నాగేశ్వరావు, సి హెచ్ చంద్రపాల్, ఎం.రాధా కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# ముగిసిన పిసెట్ దేహధారుఢ్య పరీక్షలు



**ప్రజాశక్తి - ఎఎన్‌యు**

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వేదికగా జరుగుతున్న ఏపీ పీ సెట్ 2025 దేహదారుఢ్య పరీక్షలు గురువారంతో ముగిశాయి. చివరి రోజు మహిళల కేటగిరిలో 44 మంది అభ్యర్థులకుగాను 314 మంది హాజరైనట్లు పి సెట్ కన్వీనర్ ఆచార్య పిపిఎస్ పాల్ కుమార్ తెలిపారు. పీ సెట్ నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.






## ఎంబిటిఎస్ అధ్యాపకురాలు సురేఖకు డాక్టరేట్

**ప్రజాశక్తి-గుంటూరు**

నల్లపాడులోని మద్ది బాలాత్రిపుర సుందరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం అధ్యాపకురాలు నార్నె సురేఖకు ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. యూనివర్సిటీ పరిశోధన విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ కొల్లా శ్రీనివాస్ ఆధ్వర్యంలో'ఆప్టిమైజేషన్ ఆఫ్ ప్రిన్సిపల్ డైమెన్షన్స్ ఆఫ్ ఏ రేడియల్ ఫ్లోగ్యాస్ టర్బైన్ రోటర్ యూజింగ్ జెనెటిక్ అల్గోరిథం అండ్ యాంట్ కాలనీ ఆప్టమిగేషన్ అల్గోరిథం' అంశంపై సురేఖ పరిశోధన చేశారు. డాక్టరేట్ సాధించిన సందర్భంగా సురేఖను కళాశాల ప్రిన్సిపల్ టి.శేఖర్, మెకానికల్ విభాగాధిపతి వి.వి.కోటేశ్వరరావు, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.



# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**ప్రజాశక్తి-గుంటూరు**

మానవుని జీవితాన్ని నాశనం చేసే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, కుటుంబాలలో కల్లోలం కలిగించి, సంతోషాన్ని దూరం చేసే హానికరమైన ( గంజాయి, కొకైన్, గుట్కా, పొగాకు వంటి వాటిని తక్షణమే విడనాడాలని టిజెపిఎస్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ వి.బి.హెచ్ కామేశ్వర శాస్త్రి అన్నారు. అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.'మత్తు పదార్థాలు జీవితాలను ఎలా నాశనం చేస్తాయి' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులతో మత్తు పదార్థాల జోలికి వెళ్ళము అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ జె.వి.సుధీర్‌కుమార్, పీజీ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి, వైస్ ప్రిన్సిపాల్ భానుమురళి, సిపిటి ఇన్‌చార్జి జి. సురేష్‌కుమార్, పి.అప్పారావు విద్యార్థులు పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

## డ్రగ్స్‌పై సెయింట్స్ ఆన్స్‌లో అవగాహన

**ప్రజాశక్తి-గుంటూరు**

గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కాలేజిలో గురువారం యాంటీ డ్రగ్స్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి విద్యార్థులు ర్యాలీ నిర్వహించి డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. అనంతరం యాంటీ డ్రగ్స్‌పై ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రెవరెండ్ సంధ్య.టి, వైస్ ప్రిన్సిపాల్ షారూన్‌రోజ్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కె.సుస్మిత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

## చలపతి ఫార్మసీలో అవగాహన

**ప్రజాశక్తి-గుంటూరు**

లాంలోని చలపతి పార్మసీ గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగ నిరోధక, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఫార్మసీ ప్రాక్టీస్, ఈగల్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాల డి-అడిక్షన్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్.ఫర్హాట్ సుల్తానా, సైక్రియాట్రీ ప్రొఫెసర్ డాక్టర్ ఫణి, సైకాలజిస్ట్ డాక్టర్ జ్యోతి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాలపై ఆధారపడే అలవాటును ఎదుర్కోవటం ఒక వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాకుండా, సమాజం మొత్తంగా కలిసికట్టుగా ముందుకు రావాల్సిన ఒక సామాజిక, నైతిక బాధ్యతని అన్నారు. మత్తుపదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు ప్రసంగించారు.


మాట్లాడుతున్న ఫర్హాత్ సుల్తానా

## డ్రగ్స్ కేసులో పట్టుబడితే కఠిన శిక్షలు

**ప్రజాశక్తి - గుంటూరు లీగల్**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం , అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంపై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వరంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌తో కలిసి గురువారం ర్యాలీ, లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజిలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ర్యాలీలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియావుద్దీన్, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, ఎక్సైజ్ డిప్యూటీ సూపరింటెండెంట్ బి.అరుణకుమారి పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జియావుద్దీన్ మాట్లాడుతూ యువతపై డ్రగ్స్ ప్రభావం ఎక్కువగా ఉందని, మాదక ద్రవ్యాలు వాడటం చాల ప్రమాదకరమని, విద్యార్థులు వాటి గురించి అవగాహన లేకపోవడం వలన అనేకరకాలుగా తెలియకుండానే డ్రగ్స్‌కి బానిసలుగా మారుతున్నారని తెలిపారు. అపరిచితుల దగ్గర ఎలాంటి పదార్థాలను తీసుకోరాదని వారికి సూచించారు. డ్రగ్స్ కేసులో పట్టుబడితే శిక్షలు కఠినంగా ఉంటాయని విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు మారయ్యాబాబు, యశోధర, లత, ప్యానెల్ అడ్వకేట్ కట్టా కాళిదాసు తదితరులు పాల్గొన్నారు.

